**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.01.2019.**

# <u>వైన్ షాపులో దొంగతనం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం.645/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, మణుగూరు గ్రామానికి చెందిన రౌతు రాజేష్ అలియాస్ రాయేష్(27)పై ది.07.01.2019న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు 10 నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

**ఈ** కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, మైలవరం మండలం, సాంద్రగూడెం గ్రామానికి చెందిన బోలగాని శ్రీనివాసరావు అను అతను విజయవాడ, ఇబ్రహీంపట్నం, జూపూడిలో హ్యాపి వైన్స్ షాపులో క్యాష్షియర్‌గా పనిచేయు చెండగా ది.06.12.2017న రాత్రి 10.00 గంటలకు షాపుకు తాళాం వేసి ఇంటికి వెళ్ళి మరుసటిరోజు ఉదయం మరలా 10.00 గంటలకు షాపు తాళాంను తీసి చూడగా షాపు పై కప్పుకున్నటువంటి సిమెంట్ రేకును పగలకొట్టి లోపలికి ప్రవేసించి, క్యాష్ కౌంటర్‌లో ఉన్న నగదును పై నిందితుడు దొంగిలించడం జరిగినది.

ఈ నేపథ్యంలో భాదితుడు బోలగాని శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ క్రిష్ణ గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసువారికి పంపగా, దర్యాప్తులో భాగంగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ శ్రీధర్‌గారు నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, మణుగూరు గ్రామానికి చెందిన రౌతు రాజేష్ అలియాస్ రాయేష్(27)ను ది.08.03.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, మణుగూరు గ్రామానికి చెందిన రౌతు రాజేష్ అలియాస్ రాయేష్(27), న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.07.01.19న నిందితునకు 10 నెలలు పాటు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---